సమాజ నిర్మాణంలో మహిళలు కీలకం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. కార్యాలయాలు, పాఠశాలలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికులను శాలువాతో సన్మానించారు. మహిళా క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. వక్తలు మాట్లాడుతూ.. అభివృద్ధి, వృత్తి, ప్రభుత్వ యంత్రాంగం, సమాజ నిర్మాణంలో నేడు మహిళల పాత్ర కీలకంగా మారుతోందన్నారు. ఇంకా సామాజిక, ఆర్థిక, రాజకీయ వివక్ష నుంచి స్త్రీలు విముక్తి పొందాలని అప్పుడే ఈ సమాజం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు ఉన్నత విద్యను అభ్యసించినప్పుడే మహిళాభ్యుదయం వస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లల పెంపకంలో కుమారుడికి ఇచ్చే సమానత్వం కూతురుకు కూడా ఇవ్వాలని ఆకాంక్షించారు. హక్కుల పరిరక్షణ, సమానత్వం కోసం పాలకులపై మహిళలు ఉద్యమాలు కొనసాగించాలని పేర్కొన్నారు. – సాక్షి నెట్‌వర్క్


ఇల్లెందు: మహిళల క్రీడాపోటీల విజేతకు బహుమతి అందజేస్తున్న కోరం లక్ష్మి


కొత్తగూడెంఅర్బన్: వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులకు సన్మానం



కొత్తగూడెంటౌన్: కోర్టులోని లైబ్రరీ హాల్‌లో..


పాల్వంచ: కేటీపీఎస్‌లో..



ఎల్‌వీ ఆస్పత్రిలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం


టేకులపల్లి: బస్టాండ్ సెంటర్‌లో...


ఇల్లెందురూరల్: మహిళా వర్కర్లను సన్మానిస్తున్న సుభాష్‌నగర్ మహిళలు


పాల్వంచరూరల్: పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో...


డాక్టర్లను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు


ఇల్లెందు: మాట్లాడుతున్న చంద్ర అరుణ


సింగరేణి కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు తినిపిస్తున్న సేవా సమితి అధ్యక్షురాలు రమ


జూలూరుపాడు పోలీస్ స్టేషన్‌లో మహిళా కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న ఎస్సై రవి


కేక్ కట్ చేస్తున్న ఏఎన్ఎం రాణి, అంగన్‌వాడీ టీచర్లు


కొత్తగూడెంఅర్బన్: నిర్భయ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో..


మహిళలను సన్మానిస్తున్న దృశ్యం


జూలూరుపాడులో కేక్ కట్ చేస్తున్న మహిళలు


చుంచుపల్లి: మహిళలను సన్మానిస్తున్న సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సభ్యులు


ఇల్లెందు: పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న సింగరేణి సేవా సమితి సభ్యులు



సింగరేణి(కొత్తగూడెం): ర్యాలీ నిర్వహిస్తున్న పీఓడబ్ల్యూ మహిళలు



పాల్వంచ: పట్టణ పోలీస్ స్టేషన్‌లో మహిళా సిబ్బందిని సన్మానించిన డీఎస్పీ సతీష్‌కుమార్

క్లుప్తంగా

నేడు వేంకటేశ్వర స్వామి కల్యాణం

టేకులపల్లి: దశాబ్దాలుగా ఏజెన్సీ వాసుల చేత పూజలందుకుంటున్న గంగారం పంచాయతీ సంపత్‌నగర్‌లోని కొండపై వెలిసిన గిరిజన బాలాజీ ఆలయంలో స్వామి వారి కళ్యాణ వేడుకలు శనివారం ప్రారంభమయ్యాయి. ఉదయం అభిషేకం, స్వామి వారి అలంకరణ, పెండ్లి కొడుకును చేయడం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం కల్యాణ వేడుకకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు అధిక సంఖ్య హాజరు కావాలని యాజ్ఞికులు శ్రీరంగం అజయ్ సాయి చక్రిచార్యులు, శ్రీరంగం విజయ్ సాయి చక్రిచార్యులు తెలిపారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న అధికారులు

ఇల్లెందురూరల్: మండలంలోని బొజ్జాయిగూడెం ఆశ్రమ పాఠశాలను మండల స్థాయి అధికారులు శనివారం తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రతీరోజు వడ్డించే మెనూ వివరాలను హాస్టల్ వార్డెన్, హెచ్‌ఎంలను అడిగి తెలుసుకున్నారు. మెనూ రోజూ అమలవుతోందా, లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటశాల, సామగ్రి నిల్వ గదులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, ఏటీడీఓ రాధమ్మ పాల్గొన్నారు.

అన్నదానం


అన్నదానం చేస్తున్న రాజేశ్వరరావు స్నేహితులు

కొత్తగూడెంఅర్బన్: పాల్వంచ, కొత్తగూడెం ప్రాంతాల్లోని నిరుపేదలకు వైద్యసేవలు అందించి ఇటీవల మృతి చెందిన డాక్టర్ పింగిళి రాజేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన స్నేహితులు శనివారం స్థానిక సింగరేణి హెడ్డాఫీస్ ఏరియాలోని శ్రీజ్యోతి అనాథాశ్రమంలోని వృద్ధులకు, బస్టాండ్, పోస్టాఫీసు సెంటర్‌లో భిక్షాటన చేసేవారికి అన్నదానం చేసి దుప్పట్లు, టిఫిన్ బాక్స్‌లు అందజేశారు. నవభారత్ సెంటర్‌లోని మెడికల్ బృందం పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయాలు

ఇల్లెందురూరల్: మండలంలోని జెండాలవాగు వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో లచ్చగూడెంకు చెందిన మాడె రమేష్ తీవ్రంగా గాయపడ్డాడు. ఇల్లెందు నుంచి లచ్చగూడెంకు బైక్‌పై వెళ్తున్న ఆయన జెండాల వాగు మూల మలుపు వద్ద బైక్ అదుపు తప్పడంతో కింద పడ్డాడు. గాయపడిన ఆయనను కుటుంబీకులు ఇల్లెందు ఆస్పత్రికి తరలించగా, అక్కడి నుంచి ఖమ్మం తీసుకెళ్లారు.

ప్రైవేట్‌కు అప్పగించొద్దు..


జీఎంకు వినతిపత్రం అందజేస్తున్న రజాక్

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా పరిధిలోని వీకే–7 ఓసీని ప్రైవేటుకు అప్పగించొద్దని, ఓబీ మినహా, ప్రతీ పని కంపెనీ నిర్వహించాలని శనివారం ఏరియా జీఎం శాలేం రాజుకు కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ వినతిపత్రం అందజేశారు. మాట్లాడుతూ... కొత్తగూడెం ఏరియాలో కొన్ని సంవత్సరాలుగా ఓసీ కోసం కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఈ ప్రాంత నిరుద్యోగులు, వ్యాపారస్తులు ఎదురు చూస్తున్న తరుణంలో యాజమాన్యం ప్రైవేట్ వారిని ప్రోత్సహించటం సరైంది కాదన్నారు. కొత్తగూడెం ఏరియాలోని ఉద్యోగులతోపాటు డిప్యూటేషన్ మీద సత్తుపల్లి, ఇతర ఏరియాలకు వెళ్లిన కార్మికులు ఆందోళనలో ఉన్నారని ఓసీని త్వరగా ప్రారంభించి వారందరినీ వెనక్కి పిలవాలన్నారు. స్పందించిన జీఎం త్వరలో పరిష్కార మార్గం చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కుమారస్వామి, ఎండీ సత్తార్ పాషా, ఈ మోహన్‌రెడ్డి, శనిగరపు కుమార్, కే.నటరాజ్, కాసర్ల సమ్మయ్య, నవీన్, కొమరయ్య, కలవల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

ఇల్లెందు: విదేశీ పర్యటన ముగించుకుని తెలంగాణకు విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఇల్లెందు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో పొంగులేటి ఇంటి వద్ద ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన వెంట వీరబాబు, పిడమర్తి రవి, విజయాబాయి తదితరులు ఉన్నారు.

లోక్ అదాలత్‌దే అంతిమ తీర్పు


లోక్ అదాలత్ నిర్వహిస్తున్న న్యాయమూర్తి


కక్షిదారులకు పులిహోర ప్యాకెట్లు అందజేస్తున్న కీర్తి చంద్రికారెడ్డి

ఇల్లెందు: లోక్ అదాలత్‌లో రాజీపడితే ఇరువర్గాలు గెలిచినట్లేనని ఇల్లెందు కోర్టు న్యాయమూర్తి దేవరపల్లి కీర్తి చంద్రికారెడ్డి అన్నారు. శనివారం ఇల్లెందు కోర్టులో న్యాయ సేవాధికార సంస్థ నిర్వహించిన లోక్ అదాలత్‌ను ప్రారంభించారు. మాట్లాడుతూ... రాజీ పడటం ద్వారా ఇరువర్గాల సమయం వృథా కాదని, డబ్బు ఆదా అవుతుందన్నారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించుకున్న కేసులకు చట్టబద్ధత ఉంటుందన్నారు. పైకోర్టుకు అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదని, ఇదే అంతిమ తీర్పు అన్నారు. బార్ అధ్యక్షుడు బి.రవికుమార్, న్యాయవాదులు ఉమామహేశ్వరరావు, కీర్తి కార్తీక్, సీనియర్ న్యాయవాదులు, బ్యాంకు సిబ్బంది, డీఎస్పీ చంద్రభాను, సీఐ బత్తుల సత్యనారాయణ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ప్రొద్దుటూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కక్షిదారులకు పులిహోరా ప్యాకెట్లు పంపిణీ చేశారు.

నాలుగోతరగతి ఉద్యోగులకు అన్యాయం


మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

చుంచుపల్లి: ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన జీఓ నంబర్ 6తో ఆఫీస్ సబార్డినేట్, నైట్ వాచ్‌మెన్ పోస్టులను న్యూమరైజ్ చేస్తూ కారుణ్య నియామకంలో జూనియర్ అసిస్టెంట్లుగా నియమించడం వల్ల పంచాయతీరాజ్ నాలుగో తరగతి ఉద్యోగులకు తీరని అన్యాయం జరుగుతోందని తెలంగాణ పంచాయతీరాజ్ నాలుగోతరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పులికంటి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జెడ్పీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సంఘం సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగో తరగతి ఉద్యోగులు అన్ని అర్హతలు ఉన్నా ప్రమోషన్ కోసం 20 ఏళ్లుగా ఎదురు చూస్తున్నారని, వారి గురించి పట్టించుకునే నాథుడే లేరన్నారు. ఉన్న పోస్టులను భర్తీ చేయకుండా న్యూమరైజ్ చేయడం వలన ఉన్న వారి మీద మరింత భారం పడుతోందని చెప్పారు. గతంలో ఆఫీస్ సబార్డినేట్ పోస్టులలో చేరిన వారికి ఇది ఒక శాపంగా మారిందని, ఇదే విధానంలో న్యూమరైజ్ పోస్టులు క్రియేట్ చేసి నాలుగో తరగతి ఉద్యోగులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మహిళా వాచ్‌మెన్‌కు న్యాయం చేయండి..


మున్సిపల్ కమిషనర్ సుజాతకు వినతపత్రం అందజేస్తున్న నాయకులు

పాల్వంచ: అపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న మహిళా వాచ్‌మెన్‌ను ఫొటోలు తీసిన సునీల్‌పై అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అపార్ట్‌మెంట్ వాచ్‌మెన్ అండ్ లాండ్రీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుడు డి.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం వద్ద రెండు రోజులుగా నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా శనివారం నాగేశ్వరరావు మాట్లాడుతూ.. అపార్ట్‌మెంట్‌లో పనిచేసే వారికి రక్షణ లేకుండా పోతోందన్నారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కె.సుజాత, డీఎస్పీ సతీష్‌కుమార్‌లను కలిసి వినతిపత్రాలు అందించారు.

మున్సిపల్ కమిషనర్ బదిలీ

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామి బదిలీ అయ్యారు. గతంలో ఆయన పని చేసిన పంచాయతీరాజ్ శాఖకు బదిలీ చేస్తూ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ నుంచి ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగూడెం మున్సిపాలిటీకి, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాతను ఇన్‌చార్జ్ కమిషనర్‌గా నియమించారు. శనివారం ఆమె విధుల్లో చేరారు.

11న ఖమ్మంలో బోస్ వర్ధంతి సభ


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇల్లెందురూరల్: న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి రాయల సుభాష్‌చంద్రబోస్ 9వ వర్ధంతి సభ ప్రచార పోస్టర్లను రేపల్లెవాడ, వేములవాడ గ్రామాలలో న్యూడెమోక్రసీ నాయకులు శనివారం ఆవిష్కరించారు. ఎన్డీ ప్రాంతీయ కమిటీ కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. చార్ ముజుందార్ రాజకీయాలతో ప్రభావితమై ఉద్యమంలోకి అడుగిడిన సుభాష్‌చంద్రబోస్ 2016లో తుదిశ్వాస విడిచే వరకు రహస్య జీవనం సాగిస్తూ.. అతివాద, మితవాదానికి వ్యతిరేకంగా పోరాడినట్లు చెప్పారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ఈ నెల 11న ఖమ్మంలో నిర్వహిస్తున్న వర్ధంతి సభను విజయవంతం చేయాలని కోరారు. కల్తి సుభద్ర, అనిల్‌రెడ్డి, గురుస్వామి, వెంకన్న, పద్మ, గంగమ్మ, మాధవి పాల్గొన్నారు.

టేకులపల్లి: సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సుదీర్ఘకాలం న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగిన రాయల సుభాష్ చంద్రబోస్ అలియాస్ రవన్న 9వ వర్ధంతి సభ ఈనెల 11న ఖమ్మంలో జరగనుందని, జయప్రదం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం మండల కార్యదర్శి తోటకూరి సతీష్ కుమార్ కోరారు. స్థానిక న్యూడెమోక్రసీ కార్యాలయంలో శనివారం జరిగిన ప్రగతిశీల యువజన సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భూక్యా లక్ష్మణ్, కిషన్, సమ్మయ్య, వినోద్, కిరణ్ పాల్గొన్నారు.

కష్టపడి చదివితే లక్ష్యాలు సాధించవచ్చు..


బహుమతులు అందిస్తున్న ఎస్పీ రోహిత్‌రాజు

పాల్వంచ: విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివితే విజయాలు సాధించవచ్చని జిల్లా ఎస్పీ బి.రోహిత్‌రాజు, స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ సెక్రటరీ ఎ.పుల్లయ్య అన్నారు. శనివారం స్థానిక అనుబోస్ ఇంజనీరింగ్ మహిళా కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకుని నూతన ఆవిష్కరణకు శ్రీకారం చుట్టేందుకు కృషి చేయాలన్నారు. కళాశాల చైర్మన్ టి.భరత్ కృష్ణ మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు ఆటపాటల్లో విజయాలు సాధించాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రవి, డైరెక్టర్ డాక్టర్ ఎస్వీ.సుబ్బారావు, వైస్ ప్రిన్సిపాల్ జి.వెంకన్న, హెచ్ఓడీలు పాల్గొన్నారు.

కలగానే మిషన్ భగీరథ

- సంపత్‌నగర్ ఎస్సీ కాలనీకి అందని నీరు
- తాగునీటికి తోడు రోడ్లు, డ్రెయినేజీలు, వీధిలైట్లు లేక ప్రజల అవస్థలు


సమస్యలు తెలియజేస్తున్న స్థానికులు

టేకులపల్లి: టేకులపల్లి మండలం గంగారం పంచాయతీ సంపత్‌నగర్ పల్లె దవాఖాన పక్కన గల ఎస్సీ, వడ్డెర కాలనీ వాసులు సమస్యలతో సతమతం అవుతున్నారు. కొన్నేళ్లుగా తాగునీరు, రోడ్లు, డ్రెయినేజీలు, వీధిలైట్ల సమస్య అపరిష్కృతంగానే ఉన్నాయి. సంపత్‌నగర్ పల్లె దవాఖాన పక్క వీధి ముందు భాగంలో ఎస్సీ కాలనీ, వెనక వడ్డెర కాలనీ ఉంటుంది. మొత్తం సుమారు 40 నివాసాలు ఉండగా 200 మంది జనాభా. వీరి కోసం పల్లె దవాఖాన వద్ద డీపీ బోరు ఏర్పాటు చేశారు. వారికి ఈ బోరే దిక్కు. అయితే వడ్డెర కాలనీలో సుమారు పది కుటుంబాలు ఉంటే అందులో పల్లపు ఎల్లమ్మ, పల్లపు లక్ష్మీ, పల్లపు సునీతలకు నీరు రావడం లేదు. దీంతో ప్రతీరోజు నీటి కోసం యాతన పడాల్సి వస్తోంది. మిగిలిన వారి ఇంటికి వెళ్లి బతిమిలాడి నీళ్లు పట్టుకోవాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. కొందరు వాడుతున్న మోటార్లను నివారించడం, నీరు సరిపోయిన తరువాత పంపులను బంద్ చేయడం వల్ల నీటి సరఫరా లేని కుటుంబాలకు మేలు జరుగుతుంది. అదే విధంగా ఎవరు పడితే వారు ఇష్టం వచ్చినట్లు మోటార్‌ను ఆన్ చేయడం వలన నీరు వృథా అవుతోంది. డీపీ బోరు ద్వారా నీటి సరఫరా చేసేందుకు సమయపాలన నిర్ణయించాల్సి ఉంది. ఎస్సీ కాలనీ, వడ్డెర కాలనీ మొత్తానికి సీసీ రోడ్డు, డ్రెయినేజీ నిర్మించాలని, మిషన్ భగీరథ ట్యాంకు నిర్మించి గోదావరి నీటిని అందించాలని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

తాగునీటికి ఇబ్బంది పడుతున్నాం...



సంపత్‌నగర్ ఎస్సీ కాలనీ, వడ్డెర కాలనీలో డీపీ మోటారు ద్వారా పంపులకు నీరు వస్తోంది. కానీ మాతో పాటు మూడు కుటుంబాలకు నీరు రావడం లేదు. నీరు లేక ఇబ్బంది పడుతున్నాం. వేరే వాళ్ల ఇంటికెళ్లి బతిమిలాడి తెచ్చుకోవాల్సి వస్తోంది. అధికారులు స్పందించి మాకు కూడా నీరు సక్రమంగా వచ్చేలా చర్యలు తీసుకోవాలి.

– పల్లపు ఎల్లమ్మ, వడ్డెర కాలనీ

సమస్యల పరిష్కారానికి కృషి



సంపత్‌నగర్ ఎస్సీ కాలనీ, వడ్డెర కాలనీలో సమస్యలను పరిశీలిస్తాను. ఈజీఎస్ పథకం ద్వారా సీసీ రోడ్డుకు ప్రపోజల్ పెట్టడం జరిగింది. మిషన్ భగీరథ పైపులైన్ కోసం సంబంధిత శాఖ ఏఈకి తెలియజేయడం జరిగింది. డీపీ మోటారు ద్వారా నీరు అందని కుటుంబాలను పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాను.

– కొమరం అనిల్, కార్యదర్శి గంగారం